క్లుప్తంగా

నేడు వైద్యశిబిరం

బేల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉదయం 10గంటలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి వంశీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరానికి శ్వాసకోశ వైద్య నిపుణులతో ఈఎంటీ, గైనకాలజిస్టులు రానున్నట్లు పేర్కొన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

ఉట్నూర్‌రూరల్: విజన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణతో పాటు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఉట్నూర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రొడ్డ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమెటివ్ షోరూం హోస్ట్, ఆటోమెటివ్ సపోర్ట్ టెక్నిషన్ కోర్సులో మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వయస్సు 18 నుంచి 30లోపు ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థినులు ఉట్నూర్ ఐటీఐ కళాశాలలో సంప్రదించాలన్నారు. వివరాలకు 91779 98599 సంప్రదించాలని కోరారు.

రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా భోజన్న

బోథ్: రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన రామెల్లి భోజన్నను ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు పంద్రం శంకర్ ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి సోయం బాపూరావు ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు.

బాలుడిపై కేసు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్‌లోని బిర్యానీ హౌజ్‌లో ఈనెల 17న చోరీకి పాల్పడిన మైనర్ బాలుడిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన బాలుడి నుంచి గడ్డపార, సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గంజాయి సేవించిన వ్యక్తిపై..

ఆదిలాబాద్‌టౌన్: గంజాయి సేవించిన ఆదిలాబాద్ పట్టణంలోని మసూద్‌నగర్‌కు చెందిన నిమ్మల విశాల్‌పై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. నిందితుడు గంజాయి సేవించినట్లు అనుమానం రావడంతో పరీక్షలు నిర్వహించగా పాజిటీవ్ నిర్ధారణ అయ్యిందన్నారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ శ్రీనివాస్

బోథ్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోథ్ మండలంలోని పలు విషయాలను చర్చించినట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా ఉండి ఎక్కువ స్థానాలను కైవసం చేసుకునేలా చూడాలని కేటీఆర్ తెలిపినట్లు తుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

'ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం'

ఇచ్చోడ: ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముఖార (కె) మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి ఆరోపించారు. శుక్రవారం పథకాల పేర్లతో కూడిన వాల్‌పోస్టర్‌ను ఇంటింటా అతికించి నిరసన తెలిపారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్నా.. అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతోనే దిగుబడి

నార్నూర్: నాణ్యమైన విత్తనాలతోనే దిగుబడి పెరుగుతుందని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ సునీల్, డాక్టర్ మోహన్‌దాస్ అన్నారు. శుక్రవారం గాదిగూడ మండలంలోని లోకారి(కె), పరస్వాడ, అర్జుని గ్రామ శివారులోని పంటలను పరిశీలించారు. సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం కార్యక్రమంలో భాగంగా పత్తి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు.

జాతీయస్థాయిలో సత్తా చాటడం అభినందనీయం

ఉట్నూర్‌రూరల్: ఖోఖోలో ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో సత్తా చాటుతుండడం అభినందనీయమని ఐటీడీఏ పీవీటీజీ ఏపీవో మెస్రం మనోహర్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ క్రీడా మైదానంలో జరిగిన జిల్లా ఎస్‌జీఎఫ్ 17 విభాగం బాలుర ఖోఖో పోటీలను ప్రారంభించారు. జిల్లా ఎస్‌జీఎఫ్ నిర్వాహక కార్యదర్శి ఆడే రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఎస్‌జీఎఫ్ క్రీడలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, సాయికుమార్, హేమంత్, ప్రధానోపాధ్యాయులు రాథోడ్ ఉత్తం, గంగారాం, రాము, ప్రదీప్, కోచ్ శివకృష్ణ, సత్యానారాయణ పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబురాలు

తలమడుగు/ఇచ్చోడ/ఉట్నూర్‌రూరల్/నార్నూర్: తలమడుగు మండలంలోని ఉమ్రీ బాలికల ఆశ్రమ పాఠశాలలో, ఇచ్చోడ మండలంలోని మేడిగూడ బాలికల ఆశ్రమ పాఠశాలలో, నార్నూర్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఉట్నూర్ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో అంటూ.. సందడి చేశారు. సంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్స్ అన్నారు.



తలమడుగు: బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు



నార్నూర్: పూజలు చేస్తున్న విద్యార్థినులు



ఉట్నూర్‌రూరల్: బతుకమ్మ పేర్చుతున్న అధ్యాపకులు



తలమడుగు: బతుకమ్మతో ఉపాధ్యాయులు

గ్రామాల్లో వైద్యశిబిరాలు

బోథ్: సొనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బోథ్ మండలంలోని మందబొగుడ గ్రామంలో శుక్రవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వైద్యాధికారి నవీన్ రెడ్డి విద్యార్థులు, గ్రామస్తులను ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అర్చన, ఎంఎల్‌హెచ్‌పీ శృతి, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయుడు దయాకర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

నార్నూర్: మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్త్రీ నిపుణులు రిమ్స్ డాక్టర్ సుజాత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 45 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. ఇందులో ముగ్గురిని రిమ్స్ ఆదిలాబాద్‌కు రిఫర్ చేశారు. స్వస్థ నారీ– సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రత్యేక శిబిరాలను ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాలలో టీబీ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి రాంబాబు, వైద్యుడు జితేందర్ రెడ్డి, లక్ష్మి, తులసి దాస్, చౌహన్, చరణ్ దాస్, ప్రధానోపాధ్యాయులు మెస్రం ధన్ను, తదితరులు పాల్గొన్నారు.



నేరడిగొండ: మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

నేరడిగొండ: మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యధికారి సద్దాం మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్, శ్రీనివాస్ రెడ్డి, జీఎన్ఎం కావేరి, తదితరులు ఉన్నారు.

ఇచ్చోడ: మండలంలోని నవేగావ్ గ్రామంలో శుక్రవారం స్వస్థ నారీ స్వశక్తి కార్యక్రమంలో భాగంగా ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. బాలింతలు, గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆయూష్ మెడికల్ ఆఫీసర్ అవినాష్, సీహెచ్‌వో బ్రహ్మానందం రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రశాంత్, రాజుబాయి, హెల్త్ అసిస్టెంట్‌లు సుభాష్, విజయ్, వసంత్ పాల్గొన్నారు.



బోథ్: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

ఉట్నూర్‌రూరల్: మండలంలోని శ్యాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి రాథోడ్ సంపదీ కుమార్, ఆదిలాబాద్ రిమ్స్ జనరల్ ఫిజీషియన్ గజానన్ పాల్గొని రక్తహీనత, షుగర్, సికిల్ రక్త పరీక్షలతో పాటు పలు వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేశారు.

భీంపూర్‌లో ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

భీంపూర్: మండలంలో ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం పర్యటించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ, పీఎం జన్మన్ కార్యక్రమాల కింద పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేశారు. ఎంపీ నగేశ్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలందరూ ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యంతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పైలట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించడం జరిగిందన్నారు. డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, తహసీల్దార్ నలందప్రియ, ఎంపీడీవో గోపాల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నేరడిగొండ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బుగ్గారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఫ్రెషేర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు విద్యార్థినులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. విద్యార్థినిలు సినీ, జానపద గీతాలపై నృత్యం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు ఎల్లప్పుడు తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రాథోడ్ సురేందర్, దేవేందర్ రెడ్డి, కృష్ణ, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

నేరడిగొండ: అంకితభావంతో పని చేసిన ఉద్యోగులకు సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని నేరడిగొండ మండల ప్రత్యేకాధికారి రవీందర్ అన్నారు. మండలంలో ఎంపీవోగా విధులు నిర్వర్తించిన లక్ష్మణ్ పదోన్నతిపై నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ డీఎల్‌పీవోగా వెళ్లడంతో శుక్రవారం ఆయన సన్మానించారు. మండలంలో రెండున్నర సంవత్సరాలు ఉత్తమ సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, ఏపీవో వసంత్ రావ్, ఏఈఈలు దినేష్ కుమార్, సతీష్ కుమార్, గణేష్, సూపరింటెండెంట్ శ్యామ్‌సుందర్ రెడ్డి, శశికాంత్, గంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

'స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం'



మాట్లాడుతున్న నాయకులు

ఇచ్చోడ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌దే విజయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు క్లాం నారాయణరెడ్డి, మార్కెట్ చైర్మన్ కుంర సత్యవతి కోటేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. గేర్జం గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌లో చేరిన యువతకు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం లేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నామని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పీటీసీ, ఎంపీటీసీతో పాటు సర్పంచులు సైతం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందుతారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలైజాకు, కొత్తూరి లక్ష్మణ్, ఆసీఫ్‌ఖాన్, ఆశన్న, జహీర్, సాధిక్, ఖాధీర్ పాల్గొన్నారు.

కాత్లె శ్రీధర్‌కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ టాలెంట్ అవార్డు

ఇచ్చోడ: మండలంలోని దూబార్‌పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకలకళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లె శ్రీధర్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ టాలెంట్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సంస్కృతి సేవలను గుర్తించి అవార్డు అందించారు. ఇంపాక్ట్ ఇంటర్నేషల్ టాలెంట్ అవార్డు సినిమా నటులు రాగిణి, గబ్బర్‌సింగ్ కమెడియన్ జూనియర్ రాజశేఖర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నట్లు శ్రీధర్ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

తలమడుగు: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రుయ్యాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో 21 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరిగతిన నిర్మాణం పూర్తి చేశారన్నారు. నిర్మాణం పూర్తయిన వెంటనే ఆన్‌లైన్‌లో పాటో అప్లోడ్ చేయాలన్నారు. వెంటనే లబ్ధిదారులకు డబ్బులు అందుతాయన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ బాబన్న, అశోక్, లోక ప్రవీణ్‌రెడ్డి, గాజుల సాంబశివ, వెంకటరెడ్డి, గంగన్న, రవి ఉన్నారు.

హాజరు శాతం పెంచండి

బజార్‌హత్నూర్: జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచి, ఉత్తమ విద్యను అందించి, బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఐఈవో జాదవ్ గణేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, విద్యార్థుల, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అధ్యాపకులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్, అధ్యాపకులు జ్ఞానేశ్వర్, అశోక్ రెడ్డి, నవీన్, గంగాధర్, హైమద్, భీమేష్, సుభాష్, రామారావు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

ఇంద్రవెల్లి: విద్యార్థులు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని జీసీడీవో ఛాయదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని కేస్లాపూర్ బాలికల ఆశ్రమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. తరగతి గదులకు వెళ్లి పిల్లల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్య రిజిస్టార్, వంట గదిని పరిశీలించారు. ప్రతీ బుధవారం, శుక్రవారం విద్యార్థినులకు అందించే గిరిజన పోషన్ మిత్ర విటమిన్ –సి, ఐరన్ మాత్రలు అందిస్తున్నారా? లేదా? అని ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరోజ, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేద్దాం

ఇంద్రవెల్లి: పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేద్దామని ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొక్కలు నాటారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఈవో సంజీవ్‌రావు, టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్, సిబ్బంది జైస్వాల్ శంకర్‌లాల్, నారాయణ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అధికారులు

భిక్షాటన చేసి కార్మికుల నిరసన

ఉట్నూర్‌రూరల్: గత 8వ రోజులుగా ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆశ్రమ పాఠశాలలో పనిచేసే దినసరి, కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. శుక్రవారం ఉట్నూర్ పట్టణ కేంద్రంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ.. కార్మికులను ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని, వేతనాలు చెల్లించకుండా, అరకొర వేతనాలు చెల్లిస్తున్నారని ఆరోపించారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లింగాల చిన్నన్న, కపిల్, భాదిరావు, విక్రమ్, మారుతి, కమలబాయి, సంగీత, బాపు రావ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై మంత్రిని కలిసిన సుగుణ

ఉట్నూర్‌రూరల్: గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ శుక్రవారం సెక్రటేరియట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. గత 10 నెలలుగా కార్మికుల బకాయిగా ఉన్న వేతనాలను తక్షణం విడుదల చేయాలని కోరారు.



భిక్షాటన చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: నిరుపేదలకు ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా చేపట్టాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మావల మండలంలోని దుబ్బగూడ కాలనీలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంతిల్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు సహకారం అందించేందుకు కేంద్ర, ప్రభుత్వాలు సంయుక్తంగా ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘుపతి, రవి రెడ్డి, దశరథ్, గంగారెడ్డి, నిఖిల్, ఆకుల ప్రవీణ్, ముకుందరావు, నాందేవ్ పాల్గొన్నారు.

సాత్నాల: నిరుపేదల సొంతింటి కల సహకారం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. భోరజ్ మండలంలోని పెండల్వాడ, లేఖర్ వాడ, సావాపూర్, బాలాపూర్ గ్రామాలలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శుక్రవారం భూమిపూజ చేశారు. ఎంపికైన లబ్ధిదారులు, దళారులను నమ్ముకుండా నేరుగా నిర్మాణం చేపట్టాలని సూచించారు. కరుణాకర్‌రెడ్డి, రాందాస్, అశోక్‌రెడ్డి, నరేశ్, సన్నీ, వెంకన్న, జైపాల్, ముకున్, ఉల్లాస్ రెడ్డి, రాకేశ్, రాజు, వేణు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

నిరుపేదలకు వరం 'సీఎంఆర్‌ఎఫ్'

కైలాస్‌నగర్: అనారోగ్యానికి గురై కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేసుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం (సీఎంఆర్‌ఎఫ్) వరంలాంటిదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో 27 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.14లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎంఆర్‌ఎఫ్ సాయం కోసం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

గొర్రెల పెంపకందారుల కార్యవర్గానికి సన్మానం

ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం నూతన పాలకవర్గాన్ని కంది శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు సాయిచైతన్యతో పాటు సభ్యులను శాలువాతో సత్కరించారు.



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో 'కంది'

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజా సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అర్జీలను స్వీకరించారు. ప్రతీ వారం నిర్వహించే ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాగు దాటి.. వైద్యం అందించి

నార్నూర్: గిరి గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందించాలంటే వాగులు, వంకలు దాటి వెళ్లాల్సిందే. వైద్యం అందించటానికి సిబ్బంది వర్షాకాలంలో పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. శుక్రవారం గాదిగూడ మండలంలోని ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నార్నూర్ మండలం మల్లెంగి పరిధిలోని బారిక్ రావుగూడకు వాగు దాటి వెళ్లి వైద్య సేవలు అందించారు. గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే పకడ్బందీగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలు నమోదు చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ ఆడే సంజయ్ మాట్లాడుతూ.. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది వినోద్, చంద్రకళ, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.



వాగు దాటి వెళ్తున్న వైద్య సిబ్బంది

బాలల సంరక్షణకు కృషి చేయాలి

ఇచ్చోడ: బాలల హక్కుల సంరక్షణకుప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో సత్యనంద్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో పిల్లలందరూ తమ హక్కులను పొందేవిధంగా చూడాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ.. బాలల పరిరక్షణ కమిటీలో అంగన్‌వాడీ సూపర్ వైజర్, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఏపీఎం, మండల సమైఖ్య ప్రెసిడెంట్, ఎన్జీవో సభ్యులు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో బిక్కు, సీహెచ్‌వో బ్రహ్మానందంరెడ్డి, సోషల్ వర్కర్ రవికాంత్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో సత్యనంద్

హామీలు అమలు చేయాలి

తలమడుగు: కాంగ్రెస్ మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు కాటిపెల్లి సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రతీ మహిళలకు రూ. 2500 ఇస్తానని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ప్రతీ మహిళకు బతుకమ్మ చీరలు అందించాలన్నారు. కార్యక్రమంలో అమ్మక, పావని, సుగుణ, లక్ష్మి, సంగీత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.